నెక్కొండలో పలు రైళ్లకు హాల్టింగ్ ఇప్పించండి

రైల్వే డివిజనల్ మేనేజర్‌కు ఎంపీ కవిత వినతి

రైల్వే డివిజనల్ మేనేజర్‌కు సమస్యలను వివరిస్తున్న ఎంపీ కవిత

నెక్కొండ, మార్చి 13: నెక్కొండలో పలు రైళ్లకు హాల్టింగ్ ఇప్పించాలని మహబూబాబాద్ ఎంపీ కవిత సికింద్రాబాద్ రైల్వే డివిజన్ మేనేజర్‌కు విన్నవించారు. కరోనాకు ముందు సింగరేణి, కాకతీయ, పుష్ పుల్ రైళ్లు ప్యాసింజర్లుగా కొనసాగేవని, వాటిని ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్యాసింజర్ రైళ్లుగా మార్చాలని, శాతవాహన, చార్మినార్, నవజీవన్, షిర్డీ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టింగ్ ఇప్పించాలని కోరారు. రైల్వే స్టేషన్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని నాలుగో ప్లాట్‌ఫామ్ వరకు విస్తరించాలని, ఎస్కలేటర్, లిఫ్ట్‌ను ఏర్పాటు చేయాలని, నాలుగో నంబర్ ప్లాట్‌ఫారంపై బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, టికెట్ వెండింగ్ మెషిన్‌ను ఏర్పాటు చేయాలని విన్నవించారు.

'సెమీకండక్టర్'లతో విద్యార్థులకు ప్రయోజనం

హనుమకొండ చౌరస్తా, మార్చి 13: సెమీ కండక్టర్ మార్కెట్‌లోని అవకాశాలను అర్థం చేసుకోవడంతో విద్యార్థులు ప్రయోజనం పొందుతారని నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అన్నారు. దేశంలో సెమీ కండక్టర్ సౌకర్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ బుధవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా రూ.1.25 లక్షల కోట్ల విలువైన మూడు సెమీకండక్టర్ సౌకర్యాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా 'ఇండియాస్ టెక్నోడ్ చిప్స్ ఫర్ వీక్షిత్ భారత్@2047'పై ఒక రోజు సెమినార్ నిర్వహించారు. ప్రారంభ వ్యాఖ్యలను నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి పంచుకున్నారు. సాయంత్రం ఉత్తమ పోస్టర్లు, ఉత్తమ ఆలోచనలకు బహుమతులు అందజేసి ముగింపు ప్రసంగం చేశారు. విద్యార్థి సంక్షేమశాఖ డీన్ శ్రీనివాసాచార్యులు, ప్రొఫెసర్ హరికృష్ణ తదితరులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

పన్నుల మేళాను సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్, మార్చి 13: బల్దియాలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న పన్నుల మేళాను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ కోరారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేళాను ఆయన పరిశీలించారు. ఇంటి, నల్లా పన్నులు, ఇంటి నంబర్ల కేటాయింపు, పేరు మార్పిడి, ఖాళీ స్థలాలకు పన్ను మదింపు లాంటి సమస్యలపై 11 దరఖాస్తులు స్వీకరించారు. వాటిని వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు అనిల్, హబీబుద్దీన్ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత బర్త్ డే వేడుకలు

కేక్ కట్ చేస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

హసన్‌పర్తి, మార్చి 13 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బర్త్ డే వేడుకలు బుధవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రగట్టు వద్ద కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మూల దేవేందర్, నంది శ్రీనివాస్, ప్రవీణ్, సందీప్, శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు హెల్ప్‌లైన్

హనుమకొండ చౌరస్తా, మార్చి 13: పదో తరగతిలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలనే లక్ష్యంతో ఈ నెల 18 నుంచి విద్యార్థుల కోసం జిల్లా విద్యాశాఖ విషయ నిపుణులతో హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసినట్లు డీఈవో మహ్మద్ అబ్దుల్ హై తెలిపారు. ప్రతి సబ్జెక్టుకు విషయ నిపుణుల ఫోన్ నంబర్లను ప్రతి విద్యార్థికి చేరేలా చూడాలన్నారు. సబ్జెక్టు పరమైన సందేహాలను నివృత్తి చేసుకోవడానికి, పరీక్షల్లో జవాబులు రాసే విధానంపై సలహాలు కావాలన్నా వీరి నంబర్లకు కాల్ చేయవచ్చన్నారు. ఈ సౌకర్యాన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు కూడా ఉపయోగించుకోవచ్చన్నారు. తెలుగుకు వీ నరేందర్‌రెడ్డి(9908843426), జీ విష్ణుమూర్తి (8328504601), హిందీకి ఎస్కే గౌస్ పాషా(9618717939), ఎండీ అజీముద్దీన్(9704203705), ఆంగ్లానికి రోజారాణి(9153312803), డాక్టర్ కే రవికుమార్(9949108501), గణితానికి బీ మహేశ్ (984821 3528), ఏ వెంకటేశ్వర్లు(9542894085), భౌతిక శాస్త్రానికి శశికళాధర్(9866560782), ఏ జ్ఞానేశ్వర్ (9866856373), జీవశాస్త్రానికి వాసు(9849500462), ఏ సంపతి(8317543635), సాంఘిక శాస్త్రానికి డీ నవీన్ కుమార్(9490117077), బీ సతీశ్ ప్రకాశ్(9440146460)ను ఏర్పాటు చేశారు.

ముగిసిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, మార్చి 13: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు డీఐఈవో ఏ గోపాల్ తెలిపారు. బుధవారం సైన్స్ విద్యార్థులకు కెమిస్ట్రీ, ఆర్ట్స్ విద్యార్థులకు కామర్స్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 20811 మంది విద్యార్థులకు గాను 20035 మంది హాజరు కాగా 776 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. వారంరోజులుగా నిర్వహించిన ఈ పరీక్షల్లో జిల్లావ్యాప్తంగా ఒక్కరు కూడా డిబార్ కాలేదని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227
WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★GNM నర్సులు, మెడికల్ షాప్ సేల్స్‌మెన్స్ మరియు Lab-టెక్నిషియన్స్ అనుభవం గల వారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM.
NTW-0362
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

విధ్వంస రాజకీయాలు మానుకోండి

- కాంగ్రెస్, బీజేపీ నేతలు అభివృద్ధి చేసి చూపించండి
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు

హనుమకొండ, మార్చి 13: కాంగ్రెస్, బీజేపీ నాయకులు విధ్వంస రాజకీయాలు మాని, నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసి చేతల్లో చూపాలని, కూల్చివేతల్లో కాదని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వడ్డేపల్లిలోని ముదిరాజ్ వాడలో రోడ్ వైడనింగ్ కోసం రూ.45 లక్షల నిధులతో చేపట్టిన పనులకు సంబంధించిన శిలాఫలకం ఏర్పాటు చేయగా, గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారన్నారు. అక్క డ కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రా జేందర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. వినయ్ భాస్కర్ తెచ్చిన నిధులకే నేడు శంకుస్థాపనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీ, మున్సిపల్ కమిషనర్, హనుమకొండ ఏసీపీని వారు కోరారు. సమావేశంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వ ర్‌రావు, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, ఇమ్మడి లోహిత, బీఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, నయీముద్దీన్, దువ్వ కనకరాజ్, ఖలీల్, శ్రీకాంత్‌చారి, కల్యాణ్, ప్రభు, చిన్నా, ఇస్మాయిల్, ఇమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం

- రీసైక్లింగ్ చేసి లోడ్ చేస్తుండగా పట్టివేత
- రైసుమిల్లు యజమానిపై కేసు నమోదు

సంగెం, మార్చి 13 : రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి లోడ్ చేస్తున్న లారీని సివిల్ సప్లయ్ అధికారులు పట్టుకున్నారు. సంగెం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఎస్సై లావుడ్యా నరేశ్‌తో కలిసి పర్వతగిరి సీఐ ఇస్లావత్ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. సంగెం మండలం పల్లార్‌గూడ గ్రామంలోని శ్రీమ హాలక్ష్మీ రైసు మిల్లు యజమాని కలకొండ యాకాంబ్రాచారి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన 484.216 మెట్రిక్ టన్నుల సీఎంఆర్‌ను ఇవ్వకపోవడంతో అతనిపై కేసు నమోదైంది. తనిఖీలో భాగంగా ఈ నెల 9న రైసుమిల్లుకు వెళ్లగా అక్కడ హెచ్‌డీపీఈ సంచుల్లో బియ్యం లారీలో ఉన్నాయి. డీఎస్‌వో సంధ్యారాణి ఫిర్యాదు మేరకు లారీ లోడ్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నెల 11న బియ్యం నమూనాలను అధికారులు సేకరించగా అవి పీడీఎస్ బియ్యంగా నిర్ధారించారు. పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసినట్లు నమూనాలో తేలింది. డీఎస్‌వో ఫిర్యాదు మేరకు యాకాంబ్రాచారి కేసు నమోదు చేసినట్లు సీఐ ఇస్లావత్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

బైక్ పైనుంచి పడి మహిళ మృతి

వేలేరు, మార్చి 13: బైక్‌లో చీర చుట్టుకుని కింద పడి మహిళ మృతి చెందిన ఘటన వేలేరు మండల కేంద్రంలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గొల్లకిష్టంపల్లికి చెందిన బండారి చంద్రభాగా(70) పని నిమిత్తం మండల కేంద్రానికి వచ్చింది. ఓ వ్యక్తిని లిఫ్ట్ అడిగి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా చీర టైర్లలో ఇరుక్కొని కింద పడింది. తలకు దెబ్బలు తగలడంతో తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు అంబులెన్స్‌కి సమాచారం అందించగా అప్పటికే మృతి చెందినట్లు సిబ్బంది తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆర్టీసీ డ్రైవర్..

దామెర, మార్చి 13: ఆర్టీసీ డ్రైవర్ కరెంట్ షాక్‌తో మృతి చెందిన ఘటన బుధవారం దామెర-ల్యాదెళ్ల శివారులోని పంట పొలాల వద్ద చోటు చేసుకుంది. ట్రైనీ ఐపీఎస్ అధికారి శుభంనగరాలే తెలిపిన వివరాల ప్రకారం.. దామెర గ్రామానికి చెందిన మేరుగు సంపత్(40) ఆర్టీసీ వరంగల్-2 డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఇదే గ్రామానికి చెందిన రైతు పోతుల కుమారస్వామి తనకు ల్యాదెళ్ల శివారులో ఉన్న మక్కజొన్న, మునగతోట వద్ద అడవిపందులు రాకుండా ఉండేందుకు బిజిలి రవి, సంపత్ సహాయంతో బైండింగ్ వైర్లను అమర్చి వాటికి 11కేవీ విద్యుత్ సరఫరా ఇచ్చాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మేరుగు సంపత్ ఇంటి నుంచి కిరాణా షాపునకు వెళ్తున్నానని చెప్పి పంటల వద్దకు వెళ్లాడు. అప్పటికే అమర్చి ఉన్న విద్యుత్ వైర్లను గమనించక వాటికి తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

నయీంనగర్, మార్చి13: రెండు రోజుల క్రితం రిటైర్డ్ ఉద్యోగి పోశంను హత్య చేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు ఏసీపీ దేవేందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. పోశంకు అతని భార్య లక్ష్మికి ఎప్పుడు కూడా తరచూ గొడవలు జరుగుతుండేవని, దీంతో లక్ష్మి కొద్ది రోజులు హైదరాబాద్‌లోని అనాథాశ్రమానికి వెళ్లి వచ్చి కరీంనగర్‌లో కిరాయి ఇల్లు తీసుకుని ఉంటోంది. గుండ్లసింగారంలో తమకు ఉన్న ప్లాట్‌ను అమ్మేందుకు పోశం చూడడంతో తమ బాధలు తొలగిపోవాలంటే భర్తను చంపాలని లక్ష్మి భావించింది. దీంతో ఆమె ఇంటి పక్కనే ఉంటున్న మైనర్‌కు రూ. లక్ష ఇస్తానని చెప్పడంతో అతడు కరీంనగర్‌కే చెందిన మహేందర్‌కు చెప్పి ఓ కారును కిరాయి తీసుకుని వారి ప్లాట్‌ను కొంటామని చెప్పి గుండ్లసింగారానికి పోశంను పిలిపించుకుంటారు. రాత్రి సమయంలో మందు తాగుదామని చెప్పి రప్పించి వరంగల్‌కు చెందిన మరి కొంతమందితో కలిసి పోశంను కొట్టి చంపారు. మైనర్లతో పాటు లక్ష్మి, రామ్‌చరణ్, మహేందర్, వినయ్, గణేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వెల్లడించారు.

స్వీట్ షాప్‌లో షార్ట్ సర్క్యూట్

కాశీబుగ్గ, మార్చి13: నగరంలోని 22వ డివిజన్ వరంగల్ బ్యాంక్‌కాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో స్వాగత్ స్వీట్ హౌస్ దగ్ధమైన ఘటన బుధవారం జరిగింది. వెంటనే సిబ్బంది అప్రమత్తమై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా వారు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే షాపు పూర్తిగా దగ్ధమైనట్లు నిర్వాహకులు తెలిపారు.

కేయూ భూములను కాపాడాలి

హనుమకొండ చౌరస్తా, మార్చి 13: కేయూ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని బీజేపీ అధ్యక్షులు పద్మ, రవికుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణకు హద్దులు పాతి, వెంటనే ప్రహరీ నిర్మించాలని కోరారు. కాగా, వీసీ రమేశ్ మాట్లాడుతూ ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

మత్తు పదార్థాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

కలెక్టర్ సిక్తా పట్నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, మార్చి 13: మత్తు పదార్థాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో మత్తు పదార్థాల నియంత్రణపై పోలీస్, ఎక్సైజ్, టీఎస్ న్యాబ్, రైల్వే, జీఆర్పీ, విద్య, తదితర శాఖల అధికారులతో నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నా రు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, ఇప్పటి వరకు ఎన్ని కేసులు నమోదయ్యాయని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. సమావేశంలో డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబ శివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అగ్రికల్చర్ జేడీ రవీందర్‌సింగ్, యూనివర్సిటీ లా కళాశాల ప్రొఫెసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఎం సూరజ్ జాతీయ పోర్టల్ ప్రారంభం

పీఎం సూరజ్ జాతీయ పోర్టల్‌ను న్యూఢిల్లీ నుంచి ప్రధాని మోడీ లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత, ఇతర శాఖల అధికారులతో పాటు సంక్షేమ పథకాల లబ్ధిదారులు తిలకించారు.

హెచ్‌పీఎస్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్(హెచ్‌పీఎస్)లో 2024-25లో ఒకటో తరగతిలో ప్రవేశాలకు జిల్లాలోని పేద గిరిజన విద్యార్థులను(3 బాలురు, 3 బాలికలు) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సిక్తాపట్నాయక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను 16న సాయంత్రం 5 గంటలలోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి హనుమకొండ, జనగామలో అందజేయాలని సూచించారు.

బంధువులు వదిలేసినా.. అన్నీ తానై..

- భద్రయ్యకు అంత్యక్రియలు నిర్వహించిన ఆశ్రమ నిర్వాహకుడు

భద్రయ్యకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న మహ్మద్ చోటు

కాజీపేట, మార్చి 13: బంధువులు వదిలేయడంతో సహృదయ అనాథాశ్రమంలో ఉంటూ మృతి చెందిన జారతి భద్రయ్యకు ఆశ్రమ నిర్వాహకుడు మహ్మద్ చోటు అన్నీ తానై అంత్యక్రియలు నిర్వహించాడు. వివరాలిలా ఉన్నాయి.. వరంగల్ మట్టెవాడ కాకతీయ టాకీస్ ప్రాంతానికి చెందిన భద్రయ్య (75) దివ్యాంగుడు, వివాహం కాలేదు. ఆయనకు వయసు మీదపడడంతో అన్న జారతి వీరమల్లు కుమారుడు కిశోర్ ఉమ్మడి ఆస్తిని తీసుకుని 2017లో భద్రయ్యను ఇంటి నుంచి బయటికి పంపించాడు. స్థానికుల సమాచారంతో ప్రశాంత్‌నగర్‌లోని సహృదయ అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు యాకూబీ- చోటులు చేరదీశారు. భద్రయ్యకు ఆరోగ్యం క్షీణించి బుధవారం మృతి చెంచాడు. ఈ విషయం కిశోర్‌కు చెప్పగా తమకు ఎలాంటి సంబంధం లేదని, తాము రామంటూ ఖరాకండీగా చెప్పారు. చేసేది లేక మహ్మద్ చోటు పవిత్ర రంజాన్ మాసం పర్వదినాల్లో హిందూ సంప్రదాయ ప్రకారం అన్నీ తానై పోచమ్మకుంట శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించాడు.

డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు

హనుమకొండ, మార్చి 13: ఉమ్మడి వరంగల్ జిల్లాలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ ఆర్డీవో బీ స్రవంతిని ఆర్మూర్ ఆర్డీవోగా, పీఏ టూ స్పెషల్ కలెక్టర్ భూ సేకరణ వరంగల్, హనుమకొండ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న పీ సదానందం సిద్దిపేట ఆర్డీవోగా బదిలీ అయ్యారు. బోధన్ ఆర్డీవో సైదం దత్తును వరంగల్‌కు, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న డిప్యూటీ కలెక్టర్ కే శంకర్‌కుమార్‌ను పీఏ టూ స్పెషల్ కలెక్టర్ భూ సేకరణ వరంగల్, హనుమకొండ జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేశారు.

క్రీడాకారులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న సారంగపాణి

క్రీడాకారులకు కేసీఆర్ ప్రభుత్వం పెద్ద పీట

నల్లబెల్లి, మార్చి 13: క్రీడాకారులకు కేసీఆర్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రగ్బీ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. జాతీయస్థాయి రగ్బీ క్రీడా పోటీల్లో మండలంలోని మేడెపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఇటీవల పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచగా ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. హెచ్ఎం జవహర్‌లాల్‌నెహ్రూ, రగ్బీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఉడుత శ్రీకాంత్, జిల్లా ఆర్గనైజర్ గుండేటి రవీందర్, పీఈటీలు నాడెం సంతోష్, సతీశ్, అశోక్, సోమ, రాజమౌళి, నర్సింహ, సవిత, శంకరయ్య పాల్గొన్నారు.

కేఎంసీలో దరఖాస్తుల ఆహ్వానం

కరీమాబాద్, మార్చి 13: కాకతీయ మెడికల్ కళాశాలలో కాంట్రాక్ట్ ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్ పోస్టులకు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసేందుకు అనుభవం గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు www.kmc.wgl.com చూడాలని సూచించారు. ఈ నెల 16న అభ్యర్థులకు కళాశాలలో ఇంటర్వ్యూ ఉంటుందన్నారు.

రంజాన్‌కు ఏర్పాట్లు చేయాలి

ఖిలావరంగల్, మార్చి 13: వరంగల్ జిల్లాలో రంజాన్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో పండుగ నిర్వహణ, ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. మసీదులు, ఈద్గాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్, జీడబ్ల్యూఎంసీ, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలన్నారు. డీఆర్వో శ్రీనివాస్, మైనార్టీ సంక్షేమ అధికారి సౌజన్య, గ్రేటర్ అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, ఏసీపీలు నందిరాం, రాజేశ్ పాల్గొన్నారు. కాగా, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశాన్ని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే తన చాంబర్‌లో నిర్వహించారు. గ్రంథాలయ కార్యదర్శి వీకే శశిజాదేవి, డీఈవో వాసంతి పాల్గొన్నారు.

కేయూలో ఇద్దరికి కారుణ్య నియామకం

హనుమకొండ చౌరస్తా, మార్చి 13: కేయూలో ఇద్దరికి వీసీ రమేశ్ కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. వీరిలో గడ్డం నరేశ్‌కు యూనివర్సిటీ పీజీ కళాశాల ఖమ్మంలో క్లర్క్-కం టైపిస్ట్‌గా, జంగా కార్తీక్ యాదవ్‌కు కొత్తగూడెం ఇంజినీరింగ్ కళాశాల ఆఫీస్ సబార్డినేట్‌గా పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిపారు. దూరవిద్య కేంద్రంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన గడ్డం నరేందర్ 2021లో మృతి చెందగా, జంతుశాస్త్ర విభాగంలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసిన జంగా రాజేంద్రప్రసాద్ 2023లో మృతి చెందారు. ఈ మేరకు వారి కుమారులకు ఉద్యోగాలిచ్చినట్లు వీసీ రమేశ్ పేర్కొన్నారు.

శాయంపేటలో పడకేసిన పారిశుధ్యం

- రోడ్లపై పారుతున్న మురుగునీరు
- కంపు కొడుతున్న డ్రైనేజీలు

గ్రామంలో పేరుకుపోయిన చెత్త.. రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

శాయంపేట మార్చి 13: శాయంపేట మేజర్ గ్రామపంచాయతీలో పారిశుధ్యం పడకేసింది. బస్టాండ్ సెంటర్లో చెత్త పేరుకుపోయింది. ఆత్మకూరుకు వెళ్లే దారిలో డ్రైనేజీని నెలల తరబడి క్లీన్ చేయడం లేదు. దీంతో దుర్వాసనతోపాటు దోమలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి, మెడికల్ షాపు ఎదుట చెత్త తీయడం లేదు. ఎన్ని సార్లు చెప్పినా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆరేపల్లికి వెళ్లే దారిలో డ్రైనేజీ లేకపోవడంతో కొత్త డబుల్ రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తూ దోమల బెడద తీవ్రమవుతోంది. ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. పలు వార్డుల్లో డ్రైనేజీలు నిండి కంపుకొడుతున్నాయని, ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ స్పందించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మైమ్ మధును సత్కరిస్తున్న నిర్వాహకులు

మైమ్ మధుకు 'సహృదయ' పురస్కారం

కాశీబుగ్గ, మార్చి 13: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కళాకారుడు మైమ్ మధును సహృదయ రంగస్థల పురస్కారంతో సత్కరించారు. సహృదయ తెలుగు భాష ఆహ్వాన నాటక ప్రదర్శనలు అట్టహాసంగా నిర్వహించిన తర్వాత సన్మానించారు. అనంతరం నాటకాలకు జడ్జిగా వ్యవహరించిన జీవీ బాబు, మల్లేశ్వరరావు, పురుషోత్తమరావు విజేతలను ప్రకటించి బహుమతులు ప్రదానం చేశారు. కృష్ణమూర్తి, డాక్టర్ ఎన్‌వీఎన్ చారి, మల్య